పూజలు చేస్తున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి,ఆ లవెం కటోశ్వర్‌రెడ్డి

దైవచింతనతో మానసిక ప్రశాంతత

- ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

రాజాపూర్, ఫిబ్రవరి 29 : దైవచింతనతో మానసిన ప్రశాంతత చేకూరుతుందని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చొక్కంపేట చించోడ్ రేణుకాదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఉమారామలింగేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను నిర్వహించారు. వేడుకలకు హాజరై పూజలు చేశారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుశీల, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ అభిమన్యురెడ్డి, గిరిధర్‌రెడ్డి, నిశితరెడ్డి, మాజీ సర్పంచులు కృష్ణయ్య, సేవ్యానాయక్, అజీమ్, కాశన్న, వెంకటయ్య గౌడ్, శేఖర్‌రెడ్డి, రామకృష్ణగౌడ్ తదితరులున్నారు.

పద్మశ్రీ అవార్డు పొందిన కళాకారులనుస న్మానిస్తున్న గద్వాలకలె క్టర్ సంతోష్

పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు సన్మానం

గద్వాల, ఫిబ్రవరి 29 : వివిధ కళారంగాల్లో విశిష్ట సేవలందించి పద్మశ్రీ అవార్డు పొందడం గొప్ప విషయమని కలెక్టర్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పద్మశ్రీ అవార్డులు పొందిన కళాకారులను సత్కరించారు. కవి రచయితగా కేరెళ్ల విఠలాచార్య, హరికథ కళాకారిణిగా ఉమామహేశ్వరి, బుర్రవీణ వాయిద్య కారుడిగా దాసరి కొండప్ప వారి రంగాల్లో ఎనలేని సేవలు అందించి అవార్డులు అందుకున్న సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు చెన్న కేశవరెడ్డి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ కలం దర్‌భాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంజనీకుమార్ తివారి

దేశంలో 12కోట్ల గృహాలకు వంటగ్యాస్

- పీఎన్‌జీఆర్‌సభ్య డుఅ ంజనీకుమార్ తివారీ

జడ్చర్ల టౌన్/బాలానగర్, ఫిబ్రవరి 29 : దేశవ్యాప్తంగా 12కోట్ల గృహాలకు పీఎన్జీఆర్బీ వంట గ్యాస్ కనెక్షన్లు అందించనున్నట్లు పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు సభ్యుడు అంజనీకుమార్ వెల్లడించారు. బాలానగర్ మండలంలోని బోడజనంపేటలో గృహ అవసరాలకు అనుగుణంగా మేఘా గ్యాస్ సరఫరా చేస్తున్న మొదటి పైప్డ్ నేచురల్ గ్యాస్ సీఎన్జీ స్టేషన్‌ను గురువారం జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్ సమీపంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పీఎన్జీఆర్బి చే స్తున్న పీఎన్జీ డ్రైవ్‌లో భాగంగా గృహ, పారిశ్రామిక అవసరాలకు మేఘా గ్యాస్ ద్వారా పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్ ప్రారంభించామన్నారు. దేశంలోని సీజీడీ రంగంలో కీలకమైన 10 రాష్ట్రాల్లో 22 జియోగ్రాఫికల్ ఏరియాల్లో నేచురల్ గ్యాస్ సరఫరా చేస్తూ మేఘా గ్యాస్ అగ్రగామిగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా 12కోట్ల గృహాలకు పీఎన్జీ కనెక్షన్లు అందించాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మేఘా గ్యాస్ సంస్థ 1.3కోట్ల కనెక్షన్లు అందించనున్నట్లు తెలిపారు. 17వేలకు పైగా సీఎన్జీ స్టేషన్లను ఏర్పాటు చేయనుండగా, 2200కు పైగా కనెక్షన్లు మేఘా సంస్థ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణప్రాంతాల్లో పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్లు అందించేందుకు దృష్టి పెట్టామన్నారు. ఇందులో భాగంగా శరవేగంగా 120 కి.మీ.పైగా పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తి చేసిన మేఘా గ్యాస్ సంస్థను అభినందించారు. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఇంటింటికీ పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్లు అందించేందుకు 35 వేల కి.మి. పైప్‌లైన్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు మేఘా గ్యాస్ సంస్థ డైరక్టర్ సీఈవో పి. వెంకటేశ్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జియోగ్రాఫికల్ ఏరియాలో కాలుష్యరహిత గ్రీన్ ఇంధనాన్ని సరఫరా చేసేందుకు అన్నివిధాలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా నేచురల్ గ్యాస్ సేవలు విస్తరించడంలో భాగంగా మధ్యప్రదేశ్‌లోని ఛిందా్వారాలో మొదటి ఎల్సీఎన్జీ ప్లాంట్ ప్రారంభించినట్లు తెలిపారు. పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లోనూ ఎల్సీఎన్జీ ప్లాంట్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేఘా గ్యాస్ చీఫ్ జనరల్ మేనేజర్ తిమ్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్స్‌పై పట్టు సాధించాలి

- ఉపగ్రహాల గురించి వివరించిన ఇస్రో జూనియర్ఇ ంజినీర్ర ఘువర్మ

రఘు వర్మకు జ్ఞాపికను అందజేస్తున్న ఉపాధ్యాయులు

రాజాపూర్, ఫిబ్రవరి 29 : విద్యార్థులు బాల్యం నుంచే సైన్స్‌పై పట్టు సాధించాలని ఇస్రో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ జూనియర్ ఇంజినీర్ ర ఘువర్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఐఐఎఫ్‌పీ ప్యానెల్ ద్వారా ప్రొజెక్టర్‌పై ఉపగ్రహాన్ని నింగిలోకి పంపే విధానంపై అవగాహన కల్పించారు. ఉపగ్రహాన్ని ఎలా పంపుతారు, లాంచింగ్ వంటి అంశాలను వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్తిపన్నుపై ఆఫర్

- అసలు చెల్లిస్తే 90శాతం వడ్డీ మాఫీ
- మార్చి 31వ తేదీ వరకు అవకాశం
- వన్‌టైంస్కీం నుసద్వి నియోగం చేసుకోవాలంటున్నఅ ధికారులు

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 29 : మున్సిపాలిటీ ఆస్తిపన్ను బకాయిదారులకు ప్రభుత్వం బంఫర్ ఆఫర్ ఇచ్చింది. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ స్కీం (ఓటీఎస్) కింద 2022-23 మార్చి చివరి నాటికి ఉన్న ఆస్తి పన్ను బకాయిల్లో అసలును ఈ ఏడాది మార్చి 31వ తేదీలోగా చెల్లిస్తే 90శాతం వడ్డీని మాఫీ చేయాలని నిర్ణయించింది. 2023 ఆర్థిక సంవత్సర బకాయిలను వడ్డీతోపాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చెల్లించని పక్షంలో 90శాతం వడ్డీ రాయితీ మొత్తాన్ని తరువాత సంవత్సరంలో చెల్లించాల్సిన ఆస్తి పన్నుల్లో సర్దుబాటు చేస్తామని పుర పాలిక శాఖ ఉత్తర్వుల్లో పేర్కొన్నది. ఈ పథకంతో పేరుకుపోయిన మొండిబకాయిలు వసూలు కానుండగా, బల్దియాలకు మరింత ఆదాయం చేకూరనున్నది. దీంతో మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్ల మున్సిపాలిటీలో పన్ను వసూలు పెరగనున్నది. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 20 వేలకుపైగా ఇండ్ల యాజమానులకు లబ్ధి చేకూర్చే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. గతేడాది దాదాపు రూ.4కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికి దాదాపు రూ.12కోట్లకుపైగా పన్ను వసూలు చేశారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల్లో దాదాపు 25వేల మందికి లబ్ధి కలుగుతుంది. ఈ పథకాన్ని వినియోగించుకుంటే మున్సిపాలిటీలకు ఆదాయం వచ్చే అవకాశముంది. ఆస్తిపన్ను వడ్డీ రాయితీపై మెసేజ్‌లు, అవగాహన, చైతన్య సదస్సుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఆస్తి పన్ను వసూలుపై దృష్టి సారించారు. మార్చి 31 వరకు ఆస్తి పన్ను బకాయిదారులు పన్ను చెల్లించి 90 శాతం రాయితీ పొందాలని, పురపాలిక అభివృద్ధికి సహకరించాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి కోరుతున్నారు.

ఐదెకరాలు ఎండిపోతున్నది..

నాకున్న ఐదున్నర ఎకరాలలో ఒక బోరు వేశా. రెండు ఇంచుల నీరు మంచిగా వొచ్చింది. కొన్నాళ్లు బాగానే నడిచిన బోరు ఈ మధ్య నీరు ఆగి ఆగి వస్తుండడంతో పంట ఎండిపోతున్నది. కాపాడుకోవడానికి గత ఆదివారం మరో బోరు వేశా. అందులో నీళ్లు తక్కువనే వస్తున్నయి. గట్టు ఎత్తిపోతల పనులు పూర్తయితే మాకు నీటి కష్టాలు తప్పుతాయి. యాసంగి పంట చేతికొస్తుందో లేదో తెలియడం లేదు. ఇట్లయితే సాగు పదేండ్ల కిందటి లెక్క భూములు పడావు పడ్తయి.

- భీమేశ్, చెట్ల మల్లాపురం, గట్టు మండలం



బోరులో నీళ్లత క్కువగా వస్తున్నాయని చూపిస్తున్న భీమేశ్

యాసంగి యాడికొస్తదో..!

పదేండ్లు పండుగలా సాగిన సాగు మూడు నెలల్లోనే మూణ్నాళ్ల ముచ్చటగా మారింది. కరెంటు కోతలు.. పడావుపడిన ప్రాజెక్టులు, నెర్రెలుబారిన కాల్వలు, చెరువు, కుంటలకుతోడు భూగర్భ జలాలు కూడా అడుగంటిపోయాయి. దీంతో బోరుబావుల కింద అక్కడక్కడా సాగు చేసిన పంటలు సైతం కరెంట్ లో ఓల్టేజీతో బోర్లు కాలిపోయి ఎండుముఖం పట్టాయి. కండ్ల ముందే పంట కుదేలవుతుండడంతో రైతులు మోటర్లతో రిపేరు షాపులకు పరుగులు పెడుతున్నరు. బోర్లు పోయిన చోట మరో బోరు వేసి పంటలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. యాసంగి సాగు నెల రోజులకే ఇన్ని సమస్యలతో సతమతమవుతుండగా, మరో మూడు నెలలు పంటలను ఎలా రక్షించుకోవాలో పాలుపోక రైతులు ఆవేదన చెందుతున్నారు.

- గద్వాల, ఫిబ్రవరి 29

- నెల రోజులకేసా గుపైసన్నగిల్లుతున్నఆ శలు
- మొదలైన కరెంట్ కష్టాలు
- లో ఓల్టేజీకా రణంగా కాలిపోతున్నమో టర్లు
- స్టార్టర్లకుసిం గిల్‌ఫేస్‌కా యలు అమర్చుకుంటున్న వైనం
- అదనపుబో ర్లతో అష్టకష్టాలు
- అడుగంటినభూ గర్భజలాలు • ఎండుతున్న పంటలు
- కాంగ్రెస్ పాలనపై అన్నదాతల ఆగ్రహం

మోటరు రిపేరు చేయిస్తున్నఆ ంజనేయులు

పంట చేతికొస్తదో.. రాదో..

కేసీఆర్ సర్కారే బాగుండే. నీళ్లకు, కరెంట్‌కు ఎప్పుడూ ఇంత చింతలేదు. ఎప్పుడైనా పొలాలకు వెళ్లి మోటర్ల ద్వారా నీరు పారించుకునేటోళ్లం. ఈ యాసంగిలో కరెంటు మంచిగ వొస్తలేదు. లో ఓల్టేజీతో మోటర్లు కాలిపోతున్నాయి. పొలంలో మోటర్ కాలిపోవడం వల్ల రిపేరు చేయించుకోవడానికి ధరూర్‌కు వచ్చా. బోరులో నీరు తక్కువగా రావడంతో మరో బోరు వేయిస్తున్నా. యాసంగి అయిపోయేటప్పటికీ పంట చేతికొస్తుందో లేదో తెలియదు.

- ఆంజనేయులు, రైతు, మార్లబీడు, ధరూరు మండలం

యాసంగి సాగు ప్రశ్నార్థకంగా మారింది. కరెంట్ కష్టాలు అధికమవడం.. జూరాల, నెట్టెంపాడ్, ఆర్డీఎస్, తుమ్మిళ్ల తదితర ప్రాజెక్టుల కింద నీటి లభ్యత లేకపోవడంతో రైతులు క్రాఫ్ హాలిడే ప్రకటించారు. బోర్ల కింద అక్కడక్కడా సాగు చేసిన రైతులకు కరెంట్ కష్టాలు తప్పడం లేదు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులు ఎప్పుడైనా పొలాల వద్దకు వెళ్లి మోటర్ల ద్వారా సాఫీగా నీరు పారించుకునే వారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. జోగుళాంబ గద్వాల జిల్లాలో పత్తి, వరి, వేరుశనగ, కందులు, జొన్న, మొక్కజొన్న, ఆముదం, పొగాకు తదితర పంటలు సుమారు 1,07,075 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయగా.. పంటలు కాపాడుకోవడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు.

పాత పద్ధతి ఘరూ..

లో ఓల్టేజీ సమస్యతో రైతులు సతమతమవుతున్నారు. రాత్రి 11గంటల నుంచి మరుసటి రోజు సాయంత్రం వరకు వ్యవసాయానికి విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. త్రీఫేస్ సరిగా రాకపోవడంతో రైతులు పాత పద్ధతికి వచ్చారు. తమ స్టార్టరకు సింగిల్ ఫేస్ కాయలు అమర్చి మోట ర్లు నడుపుకొంటున్నారు. కరెంట్ పోయిన ప్రతిసారీ రైతు మోటర్ వద్దకు వెళ్లలేక ఆటో స్టార్టర్లు బిగించుకుంటున్నారు. లో ఓల్టేజీ సరఫరా అవుతుండడంతో బోరుమోటర్లు కాలిపోతున్నాయి. మోటరు రిపేరు చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. రిపేరుకు తీసికెళ్తే ఒకటి రెండు రోజుల సమయం పడుతుండడంతో పంటలు ఎండిపోతున్నాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఉద్యోగాలు ఊడగొడుతామని గొప్పలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో రైతులకు నాణ్యమైన విద్యుత్ అందక ఇబ్బందులు పడుతున్నారు.

తగ్గిన భూగర్భ జలాలు..

కేసీఆర్ సర్కారు హయాంలో రిజర్వాయర్లు, చెరువులను నింపింది. దీంతో జిల్లా అంతటా భూగర్భజలాలు పెరిగాయి. బోర్లు పుష్కలంగా దుంకేవి. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడా నీళ్లు లేకపోవడంతోపాటు ఎండల కారణంగా భూగర్భజలాలు తగ్గి బోర్లు పనిచేయడం లేదు. గతేడాది 5.5 మీటర్ల ఎత్తులో భూగర్భజలాలు ఉండగా, ప్రస్తుతం 6.53 మీటర్లకు పడిపోయింది.



ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడంతో రిపేరుకు తీసుకెళ్తున్న సల్కాపురంరై తులు

చాంపియన్ ఖమ్మం

- ముగిసిన అండర్-14 క్రికెట్ టోర్నీ
- ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా ఖమ్మం
- రన్నర్‌గా రంగారెడ్డి, తృతీయ స్థానంలో మహబూబ్‌నగర్

తృతీయస్థానంలోని లిచినమ హబూబ్‌నగర్జ ట్టుకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 29 : స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జడ్చర్లలో నిర్వహించిన అండర్-14 బాలుర విభాగం 67వ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీలో ఖమ్మం జట్టు విజేతగా నిలిచింది. రన్నర్‌గా రంగారెడ్డి, తృతీయ స్థానంలో మహబూబ్‌నగర్ జట్టు నిలిచింది. జడ్చర్లలోని మినీస్టేడియం మైదానంలో గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో రంగారెడ్డి జిల్లా జట్టుపై 36 పరుగులతో ఖమ్మం జట్టు విజయం సాధించింది. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొన్నారు. మొదటగా నిర్వహించిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో మొదటగా మహబూబ్‌నగర్, ఖమ్మం జట్లు తలపడగా, ఖమ్మం విజయం సాధించి ఫైనల్‌కు చేరింది. ఆ తరువాత రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్, రంగారెడ్డి జట్లు తలపడగా, రంగారెడ్డి జిల్లా జట్టు గెలిచి ఫైనల్‌కు చేరింది. హోరాహోరీగా కొనసాగిన ఫైనల్ మ్యాచ్‌లో మొదటగా బ్యాటింగ్ చేసిన ఖమ్మం జట్టు మొత్తం 15 ఓవర్లు ఆడి 5వికెట్లు కోల్పోయి 122 పరుగులు చేసింది. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన రంగారెడ్డి జట్టు 15 ఓవర్లలో 7వికెట్లు కోల్పోయి 86 పరుగులు మాత్రమే చేసింది. ఖమ్మం జట్టు తరపున బ్యాటింగ్‌లో కార్తీక్ 47 పరుగులు, సుఖేశ్ 22పరుగులు చేయగా, బౌలింగ్‌లో శివం రెండు వికెట్లు తీశాడు. మిగతా బౌలర్లు చెరో ఒకటి చొప్పున వికెట్లు తీసి జట్టు విజయానికి కృషి చేశారు. ఫైనల్ మ్యాచ్‌లో బౌలింగ్ విభాగంలో రంగారెడ్డి జట్టు క్రీడాకారుడు సుంఖిత్ అత్యధికంగా నాలుగు వికెట్లు తీసి బౌలింగ్‌లో సత్తాను చాటాడు. అనంతరం గెలుపొందిన జట్లకు జడ్చర్ల తాసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఎంఈవో మంజులాదేవి బహుమతులను ప్రదానం చేశారు. రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జాతీయస్థాయి టోర్నీలో ఆడేందుకు రాష్ట్ర జట్టును ఎంపిక చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో టోర్నీ పరిశీలకులు విద్యాసాగర్, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ రమేశ్‌బాబు, టోర్నీ ఆర్గనైజర్లు మోయిన్, విలియం, జాన్సన్, రాంచందర్, శారదాబాయి, క్రికెట్ జట్టు జిల్లా కోచ్ అబ్దుల్లా, ఎంపైర్లు మహేశ్, సూరి, ఉషాకిరణ్, ప్రకాశ్‌రాజ్, రాంలక్ష్మణ్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

రన్నరప్ కప్ అందుకుంటున్న రంగారెడ్డి జట్టు

గుప్తనిధుల కోసం తవ్వకాలు

- నంది విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 29 : కొల్లాపూర్ మండలం అమరగిరికి ఆరు కిలోమీటర్ల దూరంలో కొండల మధ్య వెలిసిన పురాతనమైన మల్లయ్య సెల పుణ్యక్షేత్రంలోని నంది విగ్రహాన్ని పక్కకు తొలగించి గుప్త నిధుల కోసం తవ్వకాలు చేసినట్లు శివభక్తులు గుర్తించారు. శివభక్తులు గురువారం ఆలయంలో ప్రత్యేక పూజల కోసం వెళ్లగా, నందివిగ్రహం పక్కకు తొలగించి ఉండడాన్ని గమనించి అధికారులకు సమాచారమిచ్చారు. నంది విగ్రహం వీపుపై సుత్తెతో తొలగించిన ఆనవాళ్లున్నాయని శివ భక్తులు చెప్పారు. మల్లయ్య సెల ఆలయానికి పైభాగంలో ఎత్తైన కొండపై తవ్వకాలు గుర్తించారు. ఇదిలా ఉండగా ఇటీవల కొల్లాపూర్ నుంచి సోమశిలకు వెళ్లే రహదారి పక్కన ఏర్పాటు చేసిన ఏకోపార్కు పైభాగంలో కొండల మధ్య గుప్త నిధుల కోసం దుండగులు జేసీబీతో పుట్టను తవ్వినట్లు అటవీశాఖ సిబ్బంది గుర్తించారు. తవ్వకాల్లో మట్టిపాత్రలు లభించినట్లు చెబుతున్నారు. అటవీశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ఈ అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో పర్యవేక్షణగా ఉన్న ఓ బీట్ ఆఫీసర్‌ను సస్పెన్షన్ చేసినట్లు తెలిసింది. ఏదేమైనా గుప్త నిధుల కోసం తవ్వకాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

తాగుడుకు బానిసై..

- తల్లిని కొట్టి చంపిన కూతురు
- కేసు నమోదు చేసిన పోలీసులు

భూత్పూర్, ఫిబ్రవరి 29 : మండలంలోని కరివెనలో తల్లిని కూతురు కట్టెతో కొట్టడంతో మృతిచెందిన ఘటన గురువారం చోటుచేసుకున్నది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కరివెనకు చెందిన కాకి వెంకటమ్మ(60) కూతురు నారమ్మను భర్త వదిలేయడంతో తల్లి వద్దే ఉంటున్నది. తాగుడుకు బానిసై వెంకటమ్మను రోజూ డబ్బులు కావాలని వేధిస్తుండేది. గురువారం డబ్బులు లేవని తల్లి తెగేసి చెప్పడంతో నారమ్మ కట్టెతో తలపై బలంగా కొట్టింది. తీవ్ర గాయాలైన వెంకటమ్మను స్థానికులు జిల్లా దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందింది. ఇందుకు సంబంధించి మృతురాలి కుమారుడు నర్సింహ ఫిర్యాదు మేరకు సీఐ రామకృష్ణ, ఎస్సై శ్రీనివాసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కుక్కల దాడిలో జింక మృతి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 29 : ఊర కుక్కల దాడిలో జింక మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని ఫత్తేపూర్ మైసమ్మ ఆలయ సమీపంలో ఉన్న అడవిలో గురువారం చోటు చేసుకున్నది. ఫారెస్ట్ అధికారుల కథనం మేరకు.. అడవిలో కొంత కాలంగా జింకలు, అడవి పందులు, నెమళ్ల సంఖ్య బాగా పెరిగింది. ఈ క్రమంలో గురువారం ఉదయం చుక్కల జింక అటవీ ప్రాంతంలో తిరుగుతుండగా.. ఆలయ ఆవరణలో ఉన్న ఊర కుక్కలు గమనించి మూకుమ్మడిగా దాడి చేశాయి. దీంతో జింక అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న అటవీ అధికారులు కృష్ణయ్య, సుకన్య ఘటనా స్థలికి చేరుకొని పంచనామా నిర్వహించారు. అనంతరం వెటర్నరీ డాక్టర్ రాంప్రసాద్ సమక్షంలో జింకకు పోస్టుమార్టం చేశారు.

కుక్కల దాడిలోనే జింక మృతి చెందినట్లు పోస్టుమార్టంలో తేలిందని బీట్ ఆఫీసర్ సుకన్య తెలిపారు.

మృతి చెందిన జింకకు పోస్టుమార్టం చేస్తున్న డాక్టర్ రాంప్రసాద్